"ద్రొరకునా యిటువంటి సేవ''

"ఆహా! శంకరాభరణం, ఏమి నా భాగ్యం" అనుకుంటూ తీరిగ్గా పేపరు చదువుకొంటున్న రామం, వంటయింటిలోని పాత్రల రణగొణ ధ్వనులు, మాటల ఢాం ఢాంలూ విని రేడియో ఆఫ్ చేసేశాడు. పేపరు ప్రక్కకు త్రోసి వంటయింటి గుమ్మంలోకి అడుగుపెట్టాడు.

# పాపం రామం!

'రమణి'





## పరిచయం

"పాపం రామం రచయిత నా జీవిత వివరాలు :

జన్మస్థలం, స్వస్థలం : అనంతపురం.

వయస్సు : పదహారు సంవత్సరాలు.

విద్యాభ్యాసం : మొదటి సంవత్సరం ఇంటర్. హాబీలు స్పందన కలిగినప్పుడు కాగితంపై కథగా మలచడం. సరదాగా కాలక్షేపం చేయడం. కథలు, నవలలు, కవితలు చదవడం.

అభిమాన రచయిత : యండమూరి వీరేంద్రనాథ్. రచయితగా ఇది నా మొదటి కథ, తొలి ప్రయత్నం కూడా యిదే.

—కె. వి. రామిరెడ్డి

"ఒసే! నోరుమ్మయ్యవే వంకాయ వండద్దన్నానా అదే చేశావ్. అబ్బాయికి రెండోసారి కాఫీ యిమ్మన్నానా అది చేయలెదు. అసలు నువ్వు ఏం చేయాలని వున్నావు? యిలా అయితే కుదరదమ్మా."

"అది కాదత్తయ్యా. ఆయన కాఫీ అడగందే ఎలా యివ్వనూ? "

"నా తల్లీ! కాఫీ యివ్వవే" అని అడగాలంటే- పాడుకాలం పాడుబుద్ధులు. ఒసే ఈ రోజునే చెపుతున్నాను. మాటకు మాట తగించి చెప్పిన పని చేసెయ్యి. చెప్పా లేదు అడగాలేదంటే నీ సరంజామా ఎత్తెయ్యాల్సిందే."

"అత్తయ్యగారూ! ఇందాక ఒసే, ఒసే అంటే పడివున్నాను. ఇక సరంజామాలు ఎత్తెయ్యమనడందాకా వచ్చారు. మితి మీరుతున్నారు. మరిచినట్టున్నారు. మీ యు. డి. సి అబ్బాయికి మా వాళ్ళు పదివేలు యిచ్చికొన్నది నన్ను భరించడానికి "

"అయ్యో! అవేం మాటలే! లోకంలో యెవ్వరూ యివ్వడంలెదా, తీసుకోవడం లేదా? ఒసే! నీ దుంపతెగ. నన్నిక బ్రతకనిస్తావే తల్లీ? ఏం చదువులో సంస్కారం వుంటుందని చేసుకున్నాం. కాని యిలా కావ్వెక్కి అడ్డగాడిదలా మాట్లాడతావనుకోలేదు తల్లీ."

"అత్తయ్యగారూ 'గాడిద' అన్నారు. మరి మీ అబ్బాయికి ఆ.... అదే మాట వరసకి చెప్తున్నాను పెళ్ళయింది నాతోనే కదుటండీ."

"ఒసే! ఏం కూశావే. నా రామం గాడిదటే ఒరే రామం....... అయ్యో యిక్కడే వున్నావా నాయనా అన్నీ విన్నావా. నిన్ను గాడిదని, నాకు మర్యాద దక్కదని అన్న మాటలన్నీ విన్నావా? ఒరే. జేజమ్మ నోరు మెదపదేంరా? చెప్పరా— దాని నోరు ముయ్యించరా!"

మొదటి ప్రపంచ యుద్ధం బాంబులన్నీ రామం చెవిదగ్గర ఒకేసారి ఢాం అన్నాయి. శంకరాభరణ రాగాలన్నీ శృతిమించి ప్రేలిపోయాయి. కొత్తగా పెళ్ళయిన రామం పాపం ఈ కయ్యాలకు కొత్తవాడు. నిజంగా యిది మొదటి ప్రపంచ యుద్ధమే అనుకొన్నాడు.

"ఆ.... అ.... అదికాదమ్మా నీవు ఊరుకోమ్మా"

"ఓర్నాయనో.... మొన్నొచ్చిన పెళ్ళామే మంచిదయిందటరా — నన్ను నోరుమ్మయ్ అంటున్నావ్."

"అయ్యో! నేనలా అనలేదుగదమ్మా"

"ఇంకేం. అనాల్సిందీ! ఎక్కడైనా వుందటరా ఈ న్యాయం? ఈ చదువులు మగాళ్ళని వంటయింటికి ఆడాళ్ళను బజారుకు అంకితం చేస్తాయని మొన్న కామాక్ష మొత్తుకుంటే నమ్మలేదు. ఇప్పుడు నాకే- నా యెదుటే జరిగింది. పెళ్ళాన్ని నోరుమ్మయ్యమని చెప్పలేవా!"

"జాను, నీవయినా... "

"ఆహా! పెళ్ళానికి ఎంత ముద్దుగా చెబుతున్నావురా!"

"మరి ఎలా ?"

"జానకీ నామాట విను.ఎందుకీ పోట్లాటలు యిరుగు పొరుగు వింటే. యింటా బయటా ఊరూ వాడా చెప్పుకొని ఏడుస్తారు. నన్ను యిలా బ్రతకనివ్వు" నవల్లో డైలాగులు చదివీ చదివీ దానికి సంస్కారం రంగుపూసి చెప్పాడు రామం.

"అయ్యో! నేనిప్పుడు మిమ్మల్ని చావమన్నానా. మీరే చెప్పండి. వంకాయ వద్దన్నారు. కూరలేవీ లేవు. కాఫీ మీరడగలేదు నేనివ్వలేదు. ఇక మాటామాటా వచ్చి పెడసరంగానే మాట్లాడాను.కాని నాతప్పా? ఆవిడకు వయసొచ్చింది—యిలా చిన్న విషయాలకు తగువు పెట్టుకోవచ్చునా."

"అయ్యో ఏం ముదనష్టపు కాలమే. నన్నే అన్నది. వయస్సు పెరిగిందని ముదనష్టపు ముసలాడు కష్టాల్లో వదిలేసి పోయేడు. అన్ని కష్టాలనూ దాటి గడ్డకెక్కనరికే పదికి మరో పదేళ్ళు జతయ్యేటట్టు ఒళ్ళు హూనమయింది. నన్ను అన్నావు అనుభవిస్తావ్ యింతకి రెండింతలు."

"నోర్మయ్యండి" రామం ఘోష.

"అయ్యో! గడ్డీగాదంతిని పెంచినందుకు నోర్మయ్య మంటున్నావా?"

"నిన్ను కాదమ్మా."

"ఆఁ యింత చదువు చదివిన మీరు కట్టుకున్న భార్యను నోర్మయ్ అనేంత కుసంస్కారి యెప్పుడయ్యారండీ."

యుద్ధపు ఛాయలు రిఫ్లెక్ట్ అయ్యాయి. నేరుగా సూటిగా రామం గుండెనే తాకాయి. "జగమే మాయ...." "ఎవరికెవరు ఈ లోకంలో" అనుకుంటూ వెక్కి వెక్కి ఏడవసాగింది రామం మూగవడుచుగుండె. అయ్యింది చాలక టంగ్....టంగ్..టంగ్ అంటూ ముచ్చటగా ఉదయం తొమ్మిదయ్యిందయిందిరా మొద్దా అని వెక్కిరించింది గోడ గడియారం. ఆఫీసు బాసు ముఖం రెండవ ప్రపంచ యుద్ధ సంకేతంలా మూడుక్షణాలు ముచ్చటగా రామం గుండెల్లో గుబులు రేపింది. లోని ఆకలి మంటను అదిమి, పూర్తయిన పెండింగు ఫైళ్ళతో, అత్తారిచ్చిన హెర్క్యులిస్‌తో చెప్పా పెట్టకుండా గుమ్మం దాటాడు రామం.

"నీమూలానే" - "నీవల్లకదూ" అనుకుంటూ, ఒకరివైపొకరు చురుగ్గా చూసుకొంటూ సంధి ప్రయత్నంలో పడి

## ఆమనిలో కూయని కోయిల

ఏమని వస్తున్నావు వసంతం!
ప్రతి ఆమనిలో తన కంఠంతో
రాయీ రప్పకి రాగంనేర్పి
''కృష్ణపక్షపు'' సొబగులు చూపే
కవి కోయిల తన కంఠ ధ్వనితో
ఎండ చురుక్కును వాన చినుకును
శరద్రాత్రిని హేమంతపు చేమంతిని
శిశిరపు మోడును ఆమని చిగురును
గానంచేసే కవికోయిల—
తన గూడును చెదరుగ చేసి
రాయీ రప్పకి ఏడ్పును మిగిల్చి
రస హృదయానికి కన్నీరిచ్చి
తన గొంతును మూగగ మార్చుకొని
గూడును విడిచే పోయింది.
ఏమనివచ్చావు దుర్మతి వాసంతీ
నీ ఆమనిలో వినలేనొక కవి కోయిల
కూజితం.

### అంకితం:

"నవ వసంత శుభోదయానంద పరవశత'' రాయి రప్పను ఆనందింపజేయకలిగిన కవి కోయిల కృష్ణశాస్త్రికి నా యెదపల్లవ మీ కానుక.

- జి. రంగనాయకమ్మ

పోయారు అత్తా కోడళ్ళిద్దరూ!

* * *

"ఐదు.... ఐదు.... ఐదు గంటలు నిజంగా అయిదే. అమ్మయ్య ఇక యింటికెళ్ళొచ్చు! ఆత్మారాముడు 'భోజనం.... భోజనం.... యిప్పుడైనా దొరుకుతుందో లేదో' అనుకుంటూ నీరుగారిపోతున్నాడు. త్వరగా వెళ్ళాలి. సైకిల్ ఎక్కాలి. వెళ్ళి తినాలి. తప్పదు వెళ్ళక, ఒరే! మనసా ఈ రోజుకే నీ ప్రతిజ్ఞ వదులుకోరా! ఆకలిమంటకు సోదరుడు ఆత్మారాముడు అలమటిస్తున్నాడు.మనుషుల్లో ఎన్నిరకాల విచిత్రమైన మనుషులో? అందరి సంఘర్షణకు బలయిన జీవి రామం. ఆ సంఘర్షణ తోనే హెర్క్యులిస్‌ను స్ట్రెయిట్‌గా హవుస్ వైపు తోలాడు.

"అయ్యో తానొకటి తలచిన దైవమొకటి తలచినట్లు, అనుకున్న దానికన్నా ప్రశాంతంగానే వుంది."

"ఒరే, రామిగా సైకిల్ అలావుంచి ముందు భోంచేయ్. నేను దేవాలయానికి వెళుతున్నాను. జానకమ్మగారి హరికథా కాలక్షేపం జరుగుతుందట. వచ్చే వేళకు పదవుతుంది. కావాలంటే నువ్వూ, జానకీ సినిమా కెళ్ళండి. పాపం బస్తీలో పెరిగిన పిల్ల. యిన్నాళ్ళు సినిమా అనకుండానే వుంది. అది అంతా నా అదృష్టం. పెద్దలు ఊరకనే అన్నారా "చేసుకున్న వారికి చేసుకొన్నంత మహాదేవా" అని. సరే నే వెళ్తున్నాను."

"అయ్యో! మరి ప్రొద్దున్నంతా ఆకలి దీక్ష...."

"ఆత్మారామా!నోర్మయ్యారా నాన్నా."

"జానూ! అమ్మా నువ్వు మాట్లాడుకున్నారా...."

"ఛీ! అదేం ప్రశ్నండీ. సినిమాకి టయిమవుతోంది. అవును గాని అత్తాకోడళ్ళన్న తరువాత పోట్లాడుకోరాండీ!"

"ఛీ అంటే నోర్మయ్ అన్నట్టుంది. భార్యరా వెధవా! భార్య." "చూడండి.... మీరలా భోంచేయకుండా వెళ్ళినందుకు మా మనసులు ఎంత చివుక్కుమన్నాయో."

"అంటే— నేను కావాల్సినట్టుగా...."

"కంగారుపడకండి నే నొకటి చెపుతాను. మీరు మగ మహారాజులు. ఆఫీసంటూ, ఫ్రెండ్సంటూ కాలక్షేపం చేస్తారు. మరి మే మెలా చెయ్యాలి? అందుకే ఆంధ్రదేశపు అత్తా కోడళ్ళందరూ చిన్ని చిన్ని గొడవలతో కాల చక్రాన్ని త్రిప్పేస్తారు. మేం అత్తాకోడళ్ళమే. పైగా ఆంధ్రదేశపు ఆడాళ్ళం. అండర్‌స్టాండ్ మైడియర్ యంగ్ హజ్‌బెండ్."

"ఆఁ....ఆఁ."

"అన్నం కెలుకుతూ కూర్చున్నారు. అవతల సినిమాకు టైం అవుతుంటే."

"జానూ."

"ఊఁ."

"నేనొకటి అడగనా."

"అడగండి."

"ఆఁ ఏంలేదు—మనం 'ఆడవాళ్ళూ! మీకు జోహార్లు' సినిమా కెళ్దాం."

